క్లుప్తంగా

ఎల్‌వోసీ అందజేత



ఎల్‌వోసీ పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే

సుల్తానాబాద్‌: అనారోగ్యంతో బాధపడుతున్న మున్సిపల్‌ పరిధిలోని పూసాలకు చెందిన టి.రవీందర్‌కు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు ఎల్‌వోసీ అందజేశారు. రూ.2.50లక్షల విలువైన ఎల్‌వోసీ పత్రాన్ని ఆదివారం పట్టణంలో అందజేశారు. మాజీ సర్పంచ్‌ అంతటి అన్నయ్యగౌడ్‌, విశ్వబ్రాహ్మణ సంఘం మండల ప్రధాన కార్యదర్శి కోరుట్ల కృష్ణాచారి ఉన్నారు.

పెద్దమ్మతల్లి ఆలయానికి విరాళం

కాల్వశ్రీరాంపూర్‌: మండలంలోని పందిల్ల పెద్దమ్మ తల్లి ఆలయం పునర్‌ నిర్మాణానికి మాజీ జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి ఆదివారం రూ.10వేలు విరాళం అందించారు. ముదిరాజ్‌ సొసైటీ అధ్యక్షుడు దాసరి మల్లేశ్‌, పోతరవేన రాయమల్లు, ఉదయ్‌, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

కాల్వశ్రీరాంపూర్‌: మండలంలోని మీర్జంపేటలో సిరికొండ అరుణ–మధునయ్య దంపతులు ఆదివారం వృద్ధులకు, వితంతువులు, దివ్యాంగులకు ఆదివారం మాజీ ఎంపీటీసీ సదానందం చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు. నాయకులు వీరస్వామి, అశోక్‌, సతీశ్‌, అజయ్‌, శంకరమ్మ పాల్గొన్నారు.

గణేశుడి మండం వద్ద శివకల్యాణం



కల్యాణంలో పాల్గొన్న భక్తులు

పెద్దపల్లిరూరల్‌: పట్టణంలోని సుభాష్‌నగర్‌ వినాయక మండపం వద్ద ఆదివారం శివకల్యాణం నిర్వహించారు. లక్ష్మీగణపతి ఆలయంలో అర్చకులు భార్గవశర్మ హోమయజ్ఞం నిర్వహించారు.

ఎన్టీపీసీలో ఓనం వేడుకలు



జ్యోతినగర్‌: రామగుండం ఎన్టీపీసీలో ఓనం వేడుకలను ఆదివారం మలయాళీలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీపీసీలో పనిచేస్తున్న కేరళకు చెందిన ఉద్యోగులు, ప్రాజెక్టు ఇండస్ట్రియల్‌ క్యాంటీన్‌లో పనిచేస్తున్న ఇండియన్‌ కాఫీహౌస్‌ సిబ్బంది వేడుకలు జరుపుకున్నారు. రంగురంగుల పూలతో అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.

షాపింగ్‌ కాంప్లెక్స్‌ నిర్మాణ పనులు ప్రారంభం



పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్‌ సతీశ్‌కుమార్‌

రామగుండం: కార్పొరేషన్‌ 20వ డివిజన్‌ పరిధిలోని స్థానిక రైల్వేస్టేషన్‌ ఎదుట ఉన్న ప్రభుత్వ స్థలంలో షాపింగ్‌ కాంప్లెక్స్‌ నిర్మాణ పనులు ఆదివారం ప్రారంభించారు. స్థానిక కార్పొరేటర్‌ కన్నూరి సతీశ్‌కుమార్‌ పనులను పరిశీలించారు. రైల్వేస్టేషన్‌ ప్రాంగణ పరిసరాల్లోని చిరు వ్యాపారులకు షాపింగ్‌ కాంప్లెక్స్‌లో షెట్టర్లను కేటాయించి, రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాపులను కూలదోసి రైల్వేస్టేషన్‌ ఎదుట సుందరీకరణ చేపట్టనున్నారు. షాపింగ్‌ కాంప్లెక్స్‌ నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో చిరు వ్యాపారుల్లో హర్షం వ్యక్తమవుతోంది. నిర్దేశిత గడువులోగా కాంప్లెక్స్‌ వినియోగంలోకి తీసుకొచ్చేలా సంబంధిత కాంట్రాక్టర్‌ను ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ ఆదేశించారని కార్పొరేటర్‌ తెలిపారు.

ఆర్థిక చేయూత

పాలకుర్తి: మండల కేంద్రానికి చెందిన లారీ డ్రైవర్‌ శాత్రాజుల సతీశ్‌ కుటుంబానికి కేశోరాం కార్మికులు చేయూత అందించారు. కేశోరాం మైన్స్‌ విభాగంలో గోపు అయిలయ్య కాంట్రాక్టర్‌ వద్ద పనిచేసే సతీశ్‌ ఇటీవల పాము కాటుకు గురై మృతిచెందాడు. కంపెనీ మైన్స్‌ స్టాఫ్‌, పర్మినెంట్‌, కాంట్రాక్ట్‌ కార్మికులు విరాళాలుగా సేకరించిన రూ.14వేలు ఆదివారం సతీశ్‌ కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్మికులు ముల్కల కొమురయ్య, సందవేన రాములు, మాదాసు పవన్‌, కనకం రమేశ్‌, కండె అంజయ్య, శ్యాం పాల్గొన్నారు.

కొనసాగుతున్న అమృత్‌ భారత్‌ పనులు

- నిర్మాణ పనులతో అసౌకర్యానికి గురవుతున్న ప్రయాణికులు



నిర్మాణ దశలో ఎస్కలేటర్‌ పనులు

రామగుండం: గతేడాది ఆగస్టు ఆరోతేదీన అమృత్‌ భారత్‌ పథకంలో భాగంగా రామగుండం రైల్వేస్టేషన్‌ను రూ.26.50 కోట్లతో ఆధునికీకరణ పనులను వర్చువల్‌ విధానంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభోత్సవం చేసిన విషయం తెలిసిందే. పనులు ప్రారంభించే సమయంలో ఆరునెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఏడాదైనా పనులు కొనసాగుతుండడంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.

అమృత్‌ భారత్‌ లక్ష్యం..

ప్రజారవాణాను మెరుగు పర్చాలన్న లక్ష్యంతో రైల్వేస్టేషన్ల ఆధునికీకరణ చేపట్టాలని కేంద్రం నిర్ణయించింది. అమృత్‌ భారత్‌ రైల్వేస్టేషన్ల జాబితాలో ఉమ్మడి కరీంనగర్‌ జిల్లా పరిధిలో తొలిదశలో కరీంనగర్‌, రామగుండం, రెండో దశలో పెద్దపల్లి రైల్వేస్టేషన్లకు చోటు లభించింది. ఇందులో రామగుండం రైల్వేస్టేషన్‌ను రూ.26.50 కోట్ల నిధులతో ఆధునికీకరణ పనులకు శ్రీకారం చుట్టారు.

సాంకేతిక సమస్యల కారణంగా..

రైల్వేస్టేషన్‌లో అభివృద్ధి పనులు కొనసాగుతున్న క్రమంలో సాంకేతికపరమైన సమస్యల కారణంగా అనౌన్స్‌మెంట్‌ విధానాన్ని మ్యానువల్‌ పద్ధతిలోనే కొనసాగిస్తుండగా డిస్‌ప్లే బోర్డులు పని చేయడం లేదు. అభివృద్ధి పనులకు ముందు కంప్యూటర్‌ అనౌన్స్‌మెంట్‌ విధానంతో పాటు డిస్‌ప్లే బోర్డులతో రిజర్వేషన్‌ కోచ్‌ పొజిషన్‌ ముందే తెలుసుకొని రైలు స్టేషన్‌కు చేరుకునే సమయానికి ముందే ప్లాట్‌ఫారంపై సిద్ధంగా ఉండే పరిస్థితి ఉండేది. దీనికి తోడు ప్రస్తుతం మ్యానువల్‌ అనౌన్స్‌మెంట్‌తో ప్రయాణికులకు అర్థం కాకపోవడంతో రైలు వచ్చాక లగేజీతో తమ బోగీ కోసం పరుగులు పెట్టే పరిస్థితి నెలకొంది.

వాహనాలకు భద్రత కరువు..

రైల్వేస్టేషన్‌ ప్రాంగణంలో వాహనాల పార్కింగ్‌ స్టాండ్‌ నిర్మాణ దశలోనే ఉండడంతో వాహనాలకు భద్రత లేకుండా పోయింది. అయినప్పటికీ రైల్వే శాఖ యథేచ్ఛగా పార్కింగ్‌ ఫీజు వసూలు చేయడంపై ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణ పనులతో పాటు పైకప్పు లేకపోవడంతో కార్లు, ఇతరత్రా వాహనాలు వర్షానికి తడుస్తూ, ఎండకు ఎండుతూ దుమ్ముతో నిండిపోతున్నాయని ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

వీడ్కోలుకు ఏర్పాట్లు పూర్తి



సుల్తానాబాద్‌ చెరువు వద్ద నిమజ్జనం ఏర్పాట్లు పరిశీలిస్తున్న సీపీ శ్రీనివాస్‌

సుల్తానాబాద్‌: జిల్లావ్యాప్తంగా ఈ నెల 16న గణేశ్‌ నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తయినట్లు సీపీ శ్రీనివాస్‌, డీసీపీ చేతన తెలిపారు. జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు నిమజ్జనానికి ఏర్పాట్లను ఎక్కడి వారు అక్కడే పూర్తి చేశారు. రెవెన్యూ, పోలీస్‌, విద్యుత్‌, మున్సిపల్‌, గ్రామపంచాయతీ, అగ్నిమాపక సిబ్బంది, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, డాక్టర్లు అసౌకర్యాలు కలగ కుండా ఉండేందుకు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. పోలీస్‌ యంత్రాంగం రోడ్ల వెంబడి సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.

గణేశ్‌ నిమజ్జనానికి పకడ్బందీ భద్రత

జిల్లాలో గణేశ్‌ నిమజ్జనోత్సవం శాంతియుతంగా జరుపుకునేందుకు పకడ్బందీ ఏర్పాటు చేస్తున్నట్లు రామగుండం సీపీ శ్రీనివాస్‌ తెలిపారు. పట్టణంలోని చెరువు వద్ద వినాయక విగ్రహాల నిమజ్జన ప్రదేశాన్ని డీసీపీ చేతన, ఏసీపీ కృష్ణతో కలిసి ఆయన ఆదివారం పరిశీలించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ఠ భద్రత తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

తొలిసారి డ్రోన్‌ కెమెరాలతో నిఘా

వినాయక శోభాయాత్ర సందర్భంగా జిల్లాలో తొలిసారి డ్రోన్‌ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసినట్లు సీపీ శ్రీనివాస్‌ తెలిపారు. ట్రాఫిక్‌ సమస్య తలెత్తిన వెంటనే వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరిస్తామని పేర్కొన్నారు. సీఐ సుబ్బారెడ్డి, ఎస్సై శ్రవణ్‌కుమార్‌, ఏఈ శంకరయ్య, మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ గాజుల లక్ష్మి పాల్గొన్నారు.

కేసీఆర్‌ను కలిసిన చందర్‌



గోదావరిఖని: బీఆర్‌ఎస్‌ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎర్రవెల్లిలోని ఫాంహౌస్‌లో కలిసి నియోజకవర్గానికి చెందిన పలు సమస్యలపై చర్చించారు.

పీసీసీ అధ్యక్షుడికి సన్మానం



పెద్దపల్లిరూరల్‌: పెద్దపల్లికి చెందిన సీనియర్‌ కాంగ్రెస్‌ నాయకులు, గౌడ సంఘం రాష్ట్ర నాయకుడు రమేశ్‌గౌడ్‌ ఆధ్వర్యంలో ఆదివారం పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను కలిసి సన్మానించారు.

యోగా పోటీల్లో ప్రతిభ

గోదావరిఖనిటౌన్‌: హైదరాబాద్‌లోని ఇండోర్‌ స్టేడియం సరూర్‌నగర్‌లో స్పోర్ట్స్‌ అథారిటీ ఆఫ్‌ తెలంగాణ ఆధ్వర్యంలో 14, 15 తేదీల్లో రాష్ట్రస్థాయి యోగా పోటీలు నిర్వహించారు. స్థానిక అడ్డగుంటపల్లిలోని శ్రీరామ విద్యానికేతన్‌ పాఠశాల విద్యార్థి ఎడ్ల హర్షవర్ధన్‌ పదేళ్ల విభాగంలో పాల్గొని ప్రతిభ కనబరిచాడు. తెలంగాణ యోగ జనరల్‌ సెక్రటరీ జగదీశ్వర్‌యాదవ్‌ చేతుల మీదుగా హర్షవర్ధన్‌ సర్టిఫికెట్‌ పొందాడు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినిని పాఠశాల కరస్పాండెంట్‌ ఎస్‌.వెంకటేశ్వర్లు, హెచ్‌ఎం ఎస్‌.జ్యోతి, యోగా కోచ్‌ ఎ.విజయ్‌కుమార్‌, ఉపాధ్యాయులు అభినందించారు.

సీతారాం ఏచూరికి నివాళి

జ్యోతినగర్‌: సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి ఆదివారం పార్టీ రెండో డివిజన్‌ శాఖ ఇందిరమ్మ కాలనీలో సమావేశం నిర్వహించారు. డివిజన్‌ శాఖ కార్యదర్శి గీట్ల లక్ష్మారెడ్డి నివాళి అర్పించారు. నాయకులు ఎస్‌.బిక్షపతి, తోట రవీందర్‌, శ్రీనివాస్‌రెడ్డి, శంకర్‌, సాంబయ్య, కృష్ణారెడ్డి, గీత, మహిపాల్‌రెడ్డి, భాస్కర్‌ వివేక్‌ పాల్గొన్నారు.

ఇంజినీర్ల సేవలు అభినందనీయం



పెద్దపల్లిరూరల్‌: సన్మానిస్తున్న సభ్యులు



సుల్తానాబాద్‌: సన్మానిస్తున్న ప్రతినిధి బృందం

సుల్తానాబాద్‌: సమాజంలో ఇంజినీర్ల సేవలు అభినందనీయమని లయన్స్‌ క్లబ్‌ జిల్లా చీఫ్‌ కోఆర్డినేటర్‌ వలస నీలయ్య అన్నారు. జాతీయ ఇంజినీర్ల దినోత్సవం సందర్భంగా ఆదివారం క్లబ్‌ ఆధ్వర్యంలో విద్యుత్‌శాఖ సహాయ ఇంజినీర్‌ శంకరయ్యను సన్మానించారు.

పెద్దపల్లిరూరల్‌: లయన్స్‌క్లబ్‌ ఆఫ్‌ పెద్దపల్లి ఎలైట్‌ ఆధ్వర్యంలో ఆదివారం పంచాయతీరాజ్‌ ఇంజినీరింగ్‌ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పీఆర్‌ ఎస్‌ఈ గిరీశ్‌బాబుతో పాటు రాజ్‌కుమార్‌, సుమలత, సౌమ్య, శ్రీనివాస్‌ను సన్మానించారు. పెద్దపల్లిలోని ట్రినిటి ఇంజినీరింగ్‌ కాలేజీలో ఆదివారం ఇంజినీర్స్‌ డే వేడుకలు జరిగాయి.

కమాన్‌పూర్‌: మండలంలోని జూలపల్లి సానా గార్డెన్‌లో ఇంజినీర్స్‌ డేను పురస్కరించుకొని కమాన్‌పూర్‌ లయన్స్‌ క్లబ్‌ ఆధ్వర్యంలో ఆదివారం పలువురు ఇంజినీర్లను క్లబ్‌ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి సన్మానించారు.

ఎలిగేడు: మండలంలోని సుల్తాన్‌పూర్‌ పంచాయతీలో ఆదివారం మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి, ఇంజినీర్స్‌ డే నిర్వహించారు. పంచాయతీరాజ్‌ ఏఈ జగదీష్‌బాబును సన్మానించారు.

ధర్మారం: అలయన్స్‌ క్లబ్‌ ఇంటర్నేషనల్‌ కమిటీ చైర్మన్‌ సిరిపురం సత్యనారాయణ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని విద్యుత్‌ సబ్‌స్టేషన్‌లో సబ్‌ ఇంజినీర్‌ అజ్మీర అనిల్‌ను సన్మానించారు.

రామగిరి: మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఆదివారం సెంటనరీకాలనీ లయన్స్‌ క్లబ్‌ ఆధ్వర్యంలో ఆర్జీ–3 డివిజన్‌ సివిల్‌ ఇంజినీర్‌గా విధులు నిర్వహిస్తున్న రామకృష్ణను సన్మానించారు.

సంక్షిప్త వార్తలు

● ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుదాం

పెద్దపల్లిరూరల్‌: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై సీపీఐ ఆధ్వర్యంలో పోరాటం సాగిద్దామని సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం కోరారు. పట్టణంలో పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం పార్టీ పతాకం ఆవిష్కరించారు. నాయకులు కడారి సునీల్‌, పూసాల రమేశ్‌, తిరుపతి, మానస్‌ కుమార్‌, ఉదయ్‌కుమార్‌, లక్ష్మణ్‌, పోచం, నరేశ్‌, బాపు, శంకర్‌, ఎల్లయ్య, అంజి, మనోజ్‌, లింగయ్య, రమేశ్‌ తదితరులు ఉన్నారు.

● ఐడీకార్డు ఉన్నవారికే పెయింటింగ్‌ పనులివ్వండి

పెద్దపల్లిరూరల్‌: ఇంటికి రంగులు వేయించే పనులను పెయింటర్స్‌ అసోసియేషన్‌ గుర్తింపు కార్డు ఉన్నవారికే ఇవ్వాలని గౌరవాధ్యక్షుడు సయ్యద్‌ మస్రత్‌ అన్నారు. పెద్దపల్లిలో ఆదివారం గ్లోబల్‌ పెయింటర్‌ అసోసియేషన్‌ అధ్యక్షుడు ఎస్‌కె సయ్యద్‌తో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు సమ్మయ్య, శ్రీనివాస్‌, విజయ్‌, సంపత్‌, అనిల్‌ ఉన్నారు.

● రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

పాలకుర్తి: బసంత్‌నగర్‌ ఇండియా మిషన్‌ సెకండరీ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్‌ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పీఈటీ కృష్ణమూర్తిగౌడ్‌ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో పాఠశాలకు చెందిన ప్రియాంక కుమారి, నివృతిలు లాంగ్‌జంప్‌లో, ఇస్లావత్‌ శరత్‌కుమార్‌ 600మీటర్ల పరుగుపందెంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. 19వ తేదీన హైదరాబాద్‌లో జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

● సింగరేణిలో ఆందోళనకర పరిణామాలు

గోదావరిఖని: సింగరేణిలో జరుగుతున్న పరిణామాలపై పత్రికల్లో వస్తున్న కథనాలు ఆందోళన కలిగిస్తున్నాయని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నర్సింహారావు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ యాజమాన్యం గుర్తింపు సంఘం మాట కూడా ఖాతరు చేయకుండా, కేవలం సీఎం చెప్తేనే సమస్యలు పరిష్కారం అయ్యే స్థితి ఏర్పడిందన్నారు. పాలసీ విధానాల వరకే ప్రభుత్వం పరిమితమైతే అది సింగరేణి పరిశ్రమ అభివృద్ధికి బాటలు వేస్తుందన్నారు.

● టోల్‌ప్లాజా వద్ద వాహనాల తనిఖీ

పాలకుర్తి: బసంత్‌నగర్‌ పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం ఫోర్‌లైన్‌ రహదారిపై స్థానిక కన్నాల టోల్‌ప్లాజా వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై స్వామి వాహనాలకు పూర్తిస్థాయిలో పత్రాలు లేనివారికి జరిమానా విధించారు. మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై కేసు నమోదు చేశారు. కార్యక్రమంలో ఏఎస్సై సత్యనారాయణ, హెడ్‌ కానిస్టేబుల్‌ రవీందర్‌గౌడ్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

● పద్మశాలీ సంఘం బలోపేతానికి కృషి

జ్యోతినగర్‌: ఎన్టీపీసీ పట్టణ శ్రీభక్త మార్కండేయ పద్మశాలీ సేవాసంఘం ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ఎన్నికల్లో నూతన అధ్యక్షుడిగా అనుముల భద్రయ్య, జనరల్‌ సెక్రటరీగా ఒల్లాల కమలాకర్‌ను ఎన్నుకున్నారు. కోశాధికారిగా మామిడాల బుల్లి రాములు, వైస్‌ ప్రెసిడెంట్‌గా కల్వల రవీందర్‌ను ఎన్నుకొన్నారు.

● ఉచితంగా గుండె వైద్య పరీక్షలు

పెద్దపల్లిరూరల్‌: పెద్దపల్లిలో ఆదివారం ఫుడ్‌బ్యాంకు నిర్వాహకులు మంథని నర్సింగ్‌ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత గుండె వైద్యపరీక్ష శిబిరాన్ని ఎమ్మెల్యే విజయరమణారావు ప్రారంభించారు. గుండె సంబంధిత వైద్యపరీక్షలు టుడి ఎకో, ఈసీజీ, రక్తపరీక్ష, పల్స్‌రేట్‌ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. గుండె వైద్యనిపుణులు వంశీ పరీక్షలు నిర్వహించారు.

● బీజేపీ సభ్యత్వ నమోదు ప్రారంభం

మంథని: మండలంలో బీజేపీ సభ్యత్వ నమోదును ఆదివారం ప్రారంభించినట్లు పార్టీ మండలాధ్యక్షుడు వీరబోయిన రాజేందర్‌ తెలిపారు. 8800002024 నంబర్‌కు మిస్డ్‌కాల్‌ ఇచ్చి సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. నాయకులు చిదురాల మధూకర్‌రెడ్డి, ఆర్‌ఐ ఓదెలు, ఎలుక సదానందం ఉన్నారు.

● పార్టీ సభ్యత్వం తీసుకోవాలి

కమాన్‌పూర్‌: మండల కేంద్రంలో ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. మండల అధ్యక్షుడు జంగపెల్లి అజయ్‌ మాట్లాడుతూ దేశ హితాన్ని కోరుకునే వారు పార్టీ సభ్యత్వాన్ని తీసుకోవాలని పిలుపునిచ్చారు. నాయకులు మచ్చగిరి రాము, మట్ట శంకర్‌, మల్లారపు అరుణ్‌, కొయ్యడ సతీశ్‌, బర్ల సదానందం, తిరుపతి, విశ్వతేజ, మల్లేశ్‌, చంద్రయ్య, శ్రీనివాస్‌, రవీందర్‌, రమేశ్‌ పాల్గొన్నారు.

● చంద దుర్గయ్య వర్ధంతి

గోదావరిఖని: ఏఐటీయూసీ నేత చంద దుర్గయ్య వర్ధంతి ఆదివారం నిర్వహించారు. స్థానిక భాస్కర్‌రావుభవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

● సుల్తానాబాద్‌లో నిమజ్జనం

సుల్తానాబాద్‌: పట్టణంలోని గౌడవీధిలో బాలల గణనాథుని నిమజ్జన శోభయాత్ర ఆదివారం ఘనంగా నిర్వహించారు. సుల్తానాబాద్‌ పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు.

● ఉద్యమకారుల ఫోరం కార్యవర్గం

ఎలిగేడు: ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సీమ సీనన్న ఆదేశాల మేరకు ఆదివారం ఎలిగేడులో సమావేశమయ్యారు. ఉద్యమకారుల రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఎలిగేడుకు చెందిన బంగి రాజు, మండల అధ్యక్షుడిగా కవ్వంపల్లి రాము, మండల సోషల్‌ మీడియా ఇన్‌చార్జిగా కవ్వంపల్లి సాయినాథ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఉద్యమకారుల చరిత్రకు సంబంధించిన పుస్తకాలను విడుదల చేశారు. ఉద్యమకారులు గుండేటి ఐలయ్య, తానిపర్తి బుచ్చారావు, న్యాతరి పోచాలు, మారం మల్లేశం, చెవుల అజయ్‌, కొండ రవియాదవ్‌, పంగ రవీందర్‌, రామస్వామి, సంజీవ్‌, సచిన్‌, శ్రావణ్‌ పాల్గొన్నారు.



రామగుండం: పట్టణంలోని ముస్లిం శ్మశానవాటిక సమీపంలో గుంతల రహదారిని పునరుద్ధరించాలని స్థానికులు కోరుతున్నారు. సోమవారం నిర్వహించే గణపతి నిమజ్జనానికి రాకపోకలు సాఫీగా జరిగేలా చూడాలననారు. రామగుండం అర్బన్‌ నుంచి 5మండలాలకు కనెక్టివిటీతో పాటు అంతర్గాం గోదావరినదిలో నిమజ్జనం చేసే గణనాథుల వాహనాలు సైతం ఇదే రోడ్డు మీదుగా వెళ్తాయి. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి గుంతల రహదారిని పునరుద్ధరించి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

వాట్సప్‌ చేయండి..

మా ఫోన్‌ నంబర్‌ : 97053 46608

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్‌ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

సింగరేణి వార్తలు

బంగ్లాస్‌ ఏరియా గణనాథుని వద్ద హోమం



హోమంలో జీఎం సూర్యనారాయణ దంపతులు

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ–2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీ బంగ్లాస్‌ ఏరియాలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపం వద్ద ఆదివారం హోమం నిర్వహించారు. ఆర్జీ–2 జీఎం ఎల్వీ సూర్యనారాయణ మాలతి దంపతులు హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్‌ సతీమణి మనాలీఠాకూర్‌, ఇతర సింగరేణి అధికారులతో కలిసి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్జీ–1 జీఎం లలిత్‌ కుమార్‌ దంపతులు, రెస్క్యూ జీఎం శ్రీనివాస్‌రెడ్డి దంపతులు, కాంగ్రెస్‌ జిల్లా వైస్‌ ప్రెసిడెంట్‌ మారెల్లి రాజిరెడ్డి, కాలనీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేశ్‌, జీఎం ఎక్స్‌ప్లోసివ్స్‌ డి.బైద్య, ఏసీఎంవో డాక్టర్‌ కిరణ్‌రాజ్‌, డీజీఎం వర్క్‌షాప్‌ ఎర్రన్న, ఇతర సింగరేణి అధికారులు, నాయకులు పాల్గొన్నారు. కాలనీ తెలంగాణ చౌరస్తా, షిర్కె బస్‌స్టాప్‌, ఏరియాల్లో ఆటో యూనియన్‌ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపాల వద్ద మహా అన్నదానం చేశారు. అల్లూరు గ్రామం హనుమాన్‌ ఆలయంలో ఏర్పాటు చేసిన గణనాథునికి భక్తులు 108 రకాల నైవేద్యాలు సమర్పించారు.

వినాయక సన్నిధానంలో ప్రత్యేక పూజలు



పూజల్లో పీవో రాధాకృష్ణ దంపతుల

రామగిరి: మండలంలోని ఆయా గ్రామాల్లో వినాయక సన్నిధానాల్లో కుంకుమ పూజలు, అన్నదానాలు నిర్వహించారు. పన్నూర్‌లోని విఘ్నేశ్వర యూత్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి వద్ద ఆర్జీ–3 డివిజన్‌ ఓసీపీ–1 పీవో ఎస్‌.రాధాకృష్ణ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. పీవో దంపతులను మాజీ ఉప సర్పంచ్‌ దామోర శ్రీనివాస్‌ సన్మానించారు.

35శాతం లాభాల వాటా ప్రకటించాలి

గోదావరిఖని: లాభాల సాధనలో కృషి చేసిన సింగరేణి కార్మికులకు 35శాతం వాటా చెల్లించాలని టీఎస్‌టీయూసీ నాయకులు ఏడుకొండలు డిమాండ్‌ చేశారు. ఆదివారం యూనియన్‌ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఆర్థిక సంవత్సరం ముగిసి ఆరునెలలు కావస్తున్నా ఇప్పటివరకు లాభాల వాటా ప్రకటించలేదన్నారు. కాంట్రాక్టు కార్మికులకు కూడా లాభాల్లో వాటా చెల్లించాలని కోరారు. అలాగే దసరా అడ్వాన్స్‌, దీపావళి బోనస్‌లో కాంట్రాక్టు కార్మికులకు చోటు కల్పించాలని డిమాండ్‌ చేశారు. సమావేశంలో నాయకులు మనిరాంసింగ్‌, దామోదర్‌రెడ్డి, రాజలింగం పాల్గొన్నారు.



గోదావరిఖనిటౌన్‌: పూజల్లో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌



ఫెర్టిలైజర్‌సిటీ: గణపయ్యకు నైవేద్యం



జ్యోతినగర్‌: నైవేద్యం సమర్పిస్తున్న భక్తులు



సుల్తానాబాద్‌: పూజలు చేస్తున్న మహిళలు



రామగుండం: పాతబజార్‌లో..



పాలకుర్తి: పూజల్లో పాల్గొన్న కౌశికహరి

నైవేద్యాలు, అన్నదానం

గణపతి నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని జిల్లావ్యాప్తంగా ఆదివారం విఘ్నేశ్వరునికి వివిధ రకాల నైవేద్యాలతో ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు కుంకుమ పూజల్లో పాల్గొన్నారు. మండపాల వద్ద అన్నదానం చేశారు. – సాక్షి నెట్‌వర్క్‌



ధర్మారంలో కుంకుమ పూజలు చేస్తున్న భక్తులు

రేపు విశ్వకర్మ భగవాన్‌ యజ్ఞం

ఎలిగేడు: మండలంలోని సుల్తాన్‌పూర్‌లో 17న శ్రీశ్రీ విశ్వకర్మ భగవాన్‌ యజ్ఞ మహోత్సవం నిర్వహించనున్నట్లు అఖిలభారత విశ్వకర్మ రాష్ట్ర అధ్యక్షుడు నారాయణస్వామి తెలిపారు. సుల్తాన్‌పూర్‌లో ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రతీఒక్కరు పాల్గొనాలని కోరారు.